# దొడ్ల హేమంత్‌కుమార్ టూర్స్ & ట్రావెల్స్



(ప్రధానకార్యదర్శి : ఆల్ ఇండియా యాత్రా ఆర్గనైజర్స్ & పిలిగ్రిమిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఢిల్లీ)
H.O. : Shop No.NB 39, కాళేశ్వరరావుమార్కెట్ (పైభాగంలో) ఓల్డ్ బిల్డింగ్,
వస్త్రలత ఎదురుగా, విజయవాడ-520 001
website : www.dodlastoursandtravels.com
ఫోన్స్ : S.T.D. : 0866 (O) 2422727, 2424145 (R) 2562555
Cell : 94945 31001, 98481 24759, Cell : 94400 30939













**16 రోజులు - 16 క్షేత్రములు - 6,000 కి.మీ.**

హరిద్వార్, ఋషీకేశ్, హనుమాన్ చెట్టి, యమునోత్రి, ఉత్తరకాశి, గంగోత్రి, గౌరీకుండ్, కేదార్‌నాథ్, బదరినాథ్, బ్రహ్మకపాలం, ఢిల్లీ

## ఉత్తరాఖండ్ - చారుధామ్

**యాత్రా తేదీలు :**

ది.06-5-2019
ది.31-5-2019
ది.21-6-2019



**యాత్రా తేదీలు :**

ది.8-7-2019
ది.8-9-2019
ది.20-9-2019

స్లీపర్ క్లాస్ రైలులో పూర్తి బెర్తు బదరి, కేదార్, గంగోత్రి, యమునోత్రిలకు పోనురాను బస్సు ఛార్జీలు, ఉదయం పూట కాఫీ, టిఫిన్ 2 పూటలా శాకాహార భోజనం, వసతి సౌకర్యంతోసహా టిక్కెట్టు 1కి రు. **32,969/-** లు. వెంటనే టిక్కెట్టు 1కి రు.**15,001/-**లు అడ్వాన్సు కట్టి రిజర్వు చేసుకొన కోర్తాము.







**హరిద్వార్** గంగానది శివుని జటాజూటం నుండి భగీరథుని ద్వారా హిమాలయ పర్వతసానువుల్లోంచి, భూమ్మీద పడిన తొలి ప్రదేశం. హరి అనగా గంగ అని ద్వార్ అనగా ద్వారం అని అర్థం. గంగకు ద్వారం వంటిది గనుక దీనికి హరిద్వార్ అని పేరు వచ్చింది. స్వచ్ఛమైన శుద్ధ గంగను పట్టుట, గంగాదేవికి పూజలు, జ్యోతులు వదిలి ఆరాధించుట, మానసాదేవి దర్శనం, దక్షయజ్ఞశాల, ఇచ్చటనే దక్షుడు యజ్ఞాన్ని నిర్వహించి దేవతలను ఆహ్వానించి, సతిని, శివున్ని ఆహ్వానించకుండా అవమానానికి గురి చేస్తాడు, యజ్ఞశాలకు ఆహ్వానంలేకపోయినా తండ్రిగదా అని వెళ్లి అవమానానికి గురై యజ్ఞగుండంలో పడి సతీదేవి ఆత్మాహుతి చేసుకుంటుంది. అందుకు ప్రళయ రుద్రుడైన శివుడు యజ్ఞాన్ని ధ్వంసం చేయమంటూ వీరభద్రుని పంపగా దక్షుని తలనరికి యజ్ఞాన్ని ధ్వంసం చేసిన స్థలం ఇదే. హరిద్వార్ సప్తమోక్ష పురుల్లో ఒకటి. గీతాభవవనం, పవన్ ధామ్, వైష్ణవీదేవి, భరత్‌మాతా మందిరం మొదలైనవి దర్శించుట.

**ఋషీకేశ్** గంగానది స్నానం, ఋషులకు నిలయమైంది గనుక దీనికి ఋషికేశ్ అని పేరు వచ్చింది. ఒకవైపు హిమపర్వత సానువులు ప్రక్కనే గంగా తీరంలో వెలసిన పుణ్యక్షేత్రం ఇది. శ్రీరామ చంద్రుడు రావణవధానంతరం హిమాలయ పర్వతాల్లోని దేవ ప్రయాగ వద్ద శ్రాద్ధ క్రియలు ఆచరించుటకు బయలుదేరగా ఇచ్చట గంగానదిని దాటేందుకు లక్ష్మణుడు వంతెన నిర్మించినాడు. దీనినే లక్ష్మణఝూలా అంటారు. స్వర్గాశ్రమము, గీతాశ్రమములను దర్శించుట.

**యమునోత్రి** భారతదేశంలోని ఢిల్లీ, ఆగ్రా, అలహాబాద్ మొదలైన మహానగరాల ప్రజలకు జీవనాధారం కల్పిస్తున్నటువంటి జీవనది, యమధర్మరాజు మరియు శనీశ్వరుడు సోదరి అయిన యమున మాత జన్మస్థలం మరియు మందిర దర్శనం ... యమునోత్రి. (హనుమాన్ చెట్టి నుండి యమునోత్రికి 8 కి.మీ. నడవవలెను. నడువలేని వారు గుఱ్ఱాలు, డోలీలపైన వెళ్లి రావలెను. అందుకు అగు ఛార్జీలు యాత్రికులే భరించవలెను.)

**ఉత్తరకాశి** హిమపర్వత శ్రేణులందు వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వనాధుని దర్శించుట.

**గంగోత్రి** ప్రపంచంలోనే పరమపవిత్రమైన జీవనది పుట్టిన చోటు. సగర చక్రవర్తి కుమారుల శాపవిమోచనకై భగీరథుడు ఘోర తపమాచరించి భూమిపైకి గంగాదేవిని తీసుకొచ్చినచోటు. గంగాదేవి దర్శనం.











ఉత్తర కాశీవిశ్వనాథ్ మందిరము




శ్రీరాముడు తపమాచరించిన దేవప్రయాగ

**గౌరీకుండ్** పరమశివుడు గౌరీకుండ్ తీర్థమహాత్యం గురించి పార్వతికి తెలియజేస్తూ పార్వతీ! గౌరీకుండ్ క్షేత్రం కోరిన కోర్కెలనన్నింటినీ సిద్ధింపజేసింది. నీవు మందాకినీ నది ఒడ్డున కార్తికేయుని జననం ముందు ఇచ్చటనే ఋతు స్నానం చేసితివి గనుక నీ పేరుతో యీ తీర్థం గౌరీకుండు తీర్థంగా ప్రసిద్ధి చెందుతుంది. ఈ ప్రదేశం నాకు అత్యంత ప్రీతిపాత్రమైనది. ఇచ్చట స్నానంచేసి ఇచ్చటగల మట్టిని తిలకంగా పెట్టుకున్నవారికి నేను పరమ భక్తులుగా పరిగణించగలనని పరమశివుడు పార్వతితో పలికెనట.

**కేదార్‌నాథ్** హిమాలయేత్ కేదారం అని హిమాలయాల్లో కేదారం దివ్య క్షేత్రంగా భాసిస్తున్నది. ఇది ద్వాదశ జ్యోతిర్లింగములలో పదకొండవది. పంచపాండవులు స్వర్గారోహణ సమయంలో ధర్మజునిచే ప్రతిష్టింపబడిన శివలింగం, పాండవులచే నిర్మితమైన కేదారక్షేత్రం మందాకిని నది ఒడ్డున వెలసి, హిమాలయాలకే శోభనిచ్చింది. ఆది శంకరులు నిర్యాణం చెందిన స్థలమిది. (గౌరీకుండ్ నుండి కేదార్‌నాథ్‌కు 14 కి.మీ. నడువవలెను. నడువలేని వారు గుఱ్ఱాలు, డోలీలపైన వెళ్ళి రావలెను. హెలీకాప్టర్ సదుపాయము కలదు. అందుకు అగు ఛార్జీలు యాత్రికులే భరించవలెను.)

**బదరినాథ్** ఆరు నెలలు మానవులు, ఆరు నెలలు దేవతలు పూజించే బదరికాశ్రమం, సాక్షాత్తు నారాయణుడు వెలసిన వైకుంఠం ఇది. పూర్వం సహస్త్రకవచుడనే రాక్షసుడు బ్రహ్మవల్ల అనేక వరములు పొంది పదివేల సంవత్సరాలు తపస్సు చేసిన వాడి వల్లనేతప్ప మరెవరివల్ల చావు కలగనట్లు అనుగ్రహం పొందుతాడు. సహస్త్రకవచుని వల్ల బాధలను భరించలేక దేవతలు విష్ణుమూర్తికి మొరపెట్టుకోగా నారాయణుడు నరున్ని తన అంశగా సృష్టించి నర, నారాయణులిరువురూ బదరికాశ్రమం వద్ద తపస్సుచేసారు. నరుడు తపస్సు చేసినప్పడు, సహస్త్రకవచునితో నారాయణుడు యుద్ధం చేస్తూ, నారాయణుడు తపస్సు చేస్తుండగా నరుడు యుద్ధం చేస్తూ సహస్త్ర కవచుని కవచములను తెగ్గొట్టి వధిస్తారు. ఆ సమయంలో నారాయణునికి లక్ష్మీదేవి బదరిచెట్టు రూపంలో నీడనిచ్చేదట. అందువల్ల యీ ప్రాంతానికి బదరికాశ్రమం అని పేరు వచ్చింది. బదరీ దేవాలయంలో నరుడు, నారాయణుడు, ఉద్ధవుడు, లక్ష్మీదేవి, నారద, తుంబురాది దేవతలు పరివేష్టించి నెలకొని దేదీప్యమానంగా వెలుగుల్ని ప్రసాదిస్తారు. ఆది శంకరులు ప్రతిష్టించిన దేవతామూర్తులు. అలకానందలోని ఉష్ణ గుండములలో స్నానములు, ఇచ్చట బ్రహ్మకపాలం వద్ద పితృదేవతలకు పిండ ప్రధానములు చేయుట. ఇచ్చట పిండ ప్రధానము చేసిన యెడల ముందు ఏడు, తర్వాత ఏడు మొత్తం పద్నాలుగు తరాలవారు తరిస్తారని ఐతిహ్యాం కలదు. బ్రహ్మకపాలం క్షేత్రం యొుక్క ఐతిహాస గాధ! పురాణగాధననుసరించి ఒకానొక దశలో శివుడు ఆగ్రహించి బ్రహ్మశిరస్సును ఖండించగా, బ్రహ్మ శిరస్సు శివుని చేతికి అంటుకుపోయిందట. బ్రహ్మ శిరస్సును వదిలించుకోవడానికి శివుడు సర్వతీర్థములు సేవించి కూడా ప్రయోజనం లేక, విష్ణువు సూచన ప్రకారం ఇచ్చట అలకనందలో స్నానంచేసి పైకి రాగానే బ్రహ్మ శిరస్సు ఊడిపడిపోయి నందువలన యీ ప్రాంతానికి బ్రహ్మకపాల క్షేత్రం అని పేరు వచ్చింది.





**ఢిల్లీ** భారత రాజధాని నగరం, ఎర్రకోట, కుతుబ్‌మినార్, ఇండియాగేట్, పార్లమెంటు, రాష్ట్రపతి భవనము, తీన్‌మూర్తి భవనం, నవయుగ భారతీయుల అత్యద్భుత నిర్మాణము అక్షరధామ్‌ను తిలకించుట, జంతర్ మంతర్, ప్రసిద్ధ బిర్లా లక్ష్మీనారాయణ మందిరం దర్శించుట. గాంధీజీ సమాధి, రాజ్‌ఘాట్, శ్రీమతి ఇందిరాగాంధీ హత్యాస్థలం, శాంతివనం, విజయఘాట్, జుమ్మా మసీదు, గాంధీ మ్యూజియం చూచుట.

❋❋❋❋❋❋❋❋❋❋ విజయవాడతో యాత్ర సమాప్తం ❋❋❋❋❋❋❋❋❋❋

## సదుపాయములు - గమనికలు

దైవాసక్తి స్వరూపులైన యాత్రీకులకొరకు పాకశాస్త్ర ప్రావీణ్యముగల వంటవారిచేత వంటలు శుచిగానూ, రుచిగానూ తయారుచేయించి వడ్డించబడును. భోజనమునకు వీలుగానిచోట్ల ఫలహారములు ఏర్పాటుచేయించబడును. తమతోపాటుగా ఒరిజినల్ గుర్తింపుకార్డు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవలయును. చలిప్రాంతము కనుక ఉన్నిదుస్తులు, తేలికపాటి రైనుకోటు, బ్యాటరీ లైటు, తమరు నిత్యం వాడే మందులు తెచ్చుకొనవచ్చును. యాత్రాదినములు అధికమైన యెడల దామాషా ప్రకారము వసూలు చేయబడును. ప్రయాణపు గంటలు యాత్రాదినాలలో చేరియున్నవి. అన్ని విధాల మా సంస్థవారు యాత్రికులకొరకు జాగ్రత్తలు తీసుకొన్నప్పటికిన్నీ ప్రభుత్వంవారి భద్రతాలోపంవల్లగానీ, వ్యక్తులయొక్క వ్యక్తిగత పొరపాట్లు వలనగానీ, ప్రకృతియొక్క తాపానుతాపములు, దైవికం గానూ, రాజకీయం గానూ జరుగు కష్టనష్టములకు కంపెనీవారు బాధ్యులుగారు. యాత్రబయలుదేరుటకు వారం రోజులముందుగా అడ్వాన్సు పోనూ పూర్తిపైకము చెల్లించగలరు. ఏ కారణముచేతనైనా యాత్రాదిలో గానీ, మధ్యలోగానీ విరమించుకున్నయెడల పైకము వాపసు ఇవ్వబడదు. వారిసొంత ఖర్చులపైన తిరిగి వెళ్ళవలయును. యాత్ర నిర్వహణానిర్వహణకు సంబంధించి సర్వహక్కులు ట్రావెల్ సంస్థకు చెందివున్నవి.







బదరీనాథ్ అఖండజ్యోతి దర్శనంకు ఢిల్లీ, హరిద్వార్, ఋషికేష్, గౌరీకుండ్‌లతో

## 10 రోజుల బదరీనాథ్ - కేదార్‌నాథ్ యాత్ర

**ది.06-05-2019** విజయవాడనుండి ఢిల్లీ వరకు పోనురాను స్లీపర్ క్లాస్ రైలు ఛార్జీలు, 2x2 పుష్‌బ్యాక్ సీట్లుగల డీలక్స్ బస్సు, ఉదయం పూట కాఫీ, టిఫిన్, 2 పూటలా శాఖాహార భోజనంతో సహా టిక్కెట్టు 1కి **రూ.23,868/-లు** మాత్రమే.